## 11

# దేవుని దృష్టిలో పరిపూర్ణత

## (1 థెస్సలొనీకయులకు 5:12-28)

మనలో అనేకమంది మన ఆత్మీయ పరిపూర్ణతను గూర్చి మూల్య నిర్ధారణ చేసుకొంటాం. మన ఆత్మీయ స్థాయిని గూర్చి మనము మన అభిప్రాయముగా ఆలోచిస్తాము. మీ ఆత్మీయతను గూర్చి మీరేమి అనుకొనుచున్నారు?

మనలో కొందరు, మేము కొద్దికాలము క్రితమునుండియే క్రైస్తవులమై ఉన్నాము కాబట్టి మా ఆత్మీయత యొక్క స్థాయి చాలా తక్కువైనది అని అనుకుంటారు. మనకు అధికమైన బైబిల్ జ్ఞానము మరియు క్రైస్తవ సేవ భవిష్యత్‌లోనే వచ్చునని మనమనుకుంటాము. మనలో కొందరు తాము బాగా అభివృద్ధి చెందుటలేదు కాబట్టి తక్కువైనవారుగా మరియు భంగపడినవారు ఉండియుండవచ్చు. మనము అభివృద్ధి చెందడానికి మరియు ఉన్నతి సాధించడానికి ప్రయత్నాలు చేశాం, కానీ మనము పరిపూర్ణతను పొందియుండటానికి యింకను చాలా దూరంగా ఉన్నాం.

మేము చాలా కాలమునుండి క్రైస్తవులముగా ఉన్నాము కాబట్టి మేము పరిపూర్ణతను సాధించామని, మాకు బోధించబడినదంతయు తెలుసు. మేము మార్పు చెందడానికి కొన్ని సవాళ్ళను మాత్రమే మేము ఎదుర్కొన్నాము అని కొందరు నమ్ముతూ ఉంటారు. మనలో మరికొందరు, మేము మంచి పనులు చేస్తున్నాము, మా చుట్టూ ఉన్నవారికంటే దేవుని పనిలో తీరికలేకుండా ఉన్నాము. కాబట్టి మేము పరపూర్ణులైయున్నామని నమ్మియుండవచ్చు.

అయితే దేవుని దృష్టిలో పరిపూర్ణతయంటే ఏమిటి? 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక యొక్క చివరి భాగము చాలా సాధారణముగా "చేయవలసిన" మరియు "చేయకూడని" వాటి యొక్క చిట్టాగా కనిపిస్తుంది. వాస్తవానికి, యిది మన క్రైస్తవ జీవితానికి కావలసిన క్రియలను మరియు వైఖరిని అందిస్తూ పరిపూర్ణతను సాధించడానికి ఒక అద్భుతమైన మార్గము. మన పరిపూర్ణతకు దేవుని మార్గదర్శకత్వమేమిటి?

### మీ సంబంధ బాంధవ్యాలలో పరిపూర్ణులై యుండుడి (5:12-15)

క్రైస్తవ్యం అనేది ఒక బాంధవ్యం. ఇది యేసు ద్వారా దేవునితో స్నేహం. దేవునితో మనకు గల సంబంధము, మనకు యితరులతోగల సంబంధములో ప్రతిబింబించాలని దేవుడు ప్రణాళిక చేసియున్నాడు.

"మీరు ప్రియులైన పిల్లలవలే దేవుని పోలి నడుచుకొనుడి" అనునది ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 5:1లో ఆజ్ఞాపించబడింది. జీవించుటకైన ఈ నియమము దయా, ప్రేమ, మరియు క్షమాపణలను గూర్చి, అనుకూలమైన స్వభావాలను గూర్చి మాట్లాడిన వాక్యభాగములో చేర్చబడియుంది. ఈ స్వభావములకు మూలమైన యేసు యొక్క బలియందు యిట్టిది ఉదహరించబడినది.

దేవుడు అట్టివాడైయున్నాడు. ఆయన దయామయుడు, ప్రేమామయుడు, మరియు

క్షమించగలవాడు. మన ప్రయోజనము కొరకై ఆయన అట్టి స్వభావములను మరియు గుణములను యేసునందు ప్రత్యక్షపరిచెను. ఇప్పుడు మనము యితరులతో వ్యవహరించే సందర్భములో దేవునిని కాపీకొట్టాలని కోరబడ్డాము.

ఏ విధముగా మనము మన సంబంధాలలో దేవుని స్వభావమును కనపరచగలము? 5:12-15లో గల వచనములు మనమేమి చేయవలెనని కోరుచున్నదో చూడుము:

> మరియు సహోదరులారా, మీలో ప్రయాసమపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధిచెప్పువారిని మన్ననచేసి, వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితో నొకరు సమాధానముగా ఉండుడి, సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా – అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి. ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి; బలహీనులకు ఊత నియ్యుడి, అందరి యెడల ధీర్ఘశాంతముగలవారై యుండుడి. ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి; మీరు ఒకనియెడల ఒకడును మనుష్యులందరియెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి.

గౌరవముతోను, ఘనతతోను నాయకులైన వారిని సన్మానిచుడి. సమాధానకర్తగా ఉండండి. సోమరులను మరియు భంగపరచువారిని హెచ్చరించుడి. ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి. బలహీనులకు ఊత నియ్యుడి, ఈ క్రియలన్నింటిలో మనము కొన్ని విజయాలను మరికొన్ని అపజయాలను పొందుదుము. ప్రతివారి పట్లను ఓపిక కలిగియుందుము. మనము కొన్నిసార్లు అభినందించబడవచ్చును, కొన్నిసార్లు తిరస్కరించబడవచ్చు. కొంతమంది మన మంచిని చెడుతో ఎదుర్కొందురు. ఈ ప్రజలపై ప్రతీకారము తీసుకొనుటకైన శోధనను నిరోధించుడి. మంచిని చేయు ప్రయత్నమును కొనసాగించుడి.

సొమరులైన మరియు సమస్యలను రేపు ప్రజలను – చివరికి – నాయకులను కూడ మనమెరుగుదుము. మనము అనేక సార్లు ధైర్యముచెడిన మరియు బలహీనమైన వారిని కనుగొంటుంటాము. అట్టివారియెడల దేవుని మార్గములో ప్రత్యుత్తరమిమ్ము. యిదియే పరిపూర్ణత: యిటువంటి వారికి మనము చేయగలిగిన మంచినంతటిని చేయుట; అందరు ఎదుగుటకు మరియు అభివృద్ధి చెందుటకు అవసరమైన సమాధానమును మరియు ప్రేమపూర్వకమైన పరిస్థితిని కల్పించుటకు ప్రయత్నించుదము.

ఇది చాలా అవసరమైన మరియు విలువైన పని. యిది సాధనలో ఉన్న క్రైస్తవ పరిపూర్ణత. ఇది దేవుని యొక్క పని! ఇది, యేసు చేసిన పని, ఆయన దీనిని ముగించేంతవరకు ఓపికతో పనిచేసెను. యేసు “మేలుచేయుచు ... సంచరించుచుండెను” (అపొస్తలుల కార్యములు 10:38). యితరులకు మేలుచేయుటయనేది సంబంధాలలోని పరిపూర్ణతను ప్రదర్శించును.

ఇతరులతో మనకు గల సంబంధాలను చూసినప్పుడు మనమేమి పరిశీలించగలము? మనము వారి అవసరాలలో వారిని గూర్చి చింతలేని వారముగా, భేదము కలిగినవారముగా మరియు దూరముగా ఉన్నామా? ఆసక్తిగలగినవారమై మరియు విచారించువారముగా ఉన్నామా? మనము యితరులపై ఆధిపత్యము సాగిస్తూ వారు చేయవలసిన ప్రతి పనిని వారికి ఆజ్ఞాపించుచున్నామా? ఇవి యితరులకు సంబంధించినటువంటి పరిపక్వత లేని విధానాలు.

ఒకవేళ మనము ఈ విధంగా ప్రవర్తించుచున్నట్టయితే లేదా ఈ విధంగా ప్రవర్తించులాగున

శోధించబడినట్టయితే (ఇది మనందరికి వర్తించును), మనము యితరులతో వ్యవహరించే విధానము కొరకైన దేవుని ఉపదేశములను మరలా మరలా చదవాలి. మనము వాటిని సాధన చేయుటకు మొదలు పెట్టవలెను, మనమెంతటి చిన్న మార్గములోనైనను దీనిని సాధనం చేస్తూ మనము మన సంబంధాలలో అభివృద్ధి చెంది ఎదుగులాగున ఈ ఆచరణలను లేదా సాధనలను భద్రపరచుకొనవచ్చును.

### మీ వ్యక్తిగత జీవితములో పరిపూర్ణతను సాధించినవారిగా ఉండుడి (5:16-22)

దేవుడు మనలను కోరిన విధముగా యితరులకు సహకరించుటకు ప్రయత్నించుటయనేది మనము చేయవలసిన ముఖ్యమైన పని. ఇది నిరుత్సాహపరచునదిగా లేదా అలసట కలిగించేదిగా ఉండవచ్చు. ఒకవేళ అది మన ఆత్మలను ఖాళీచేయునదిగా ఉన్నట్టయితే మనము యితరులకు సహాయం చేయులాగున సిద్ధపరచుకొనుటకు మనలను మనము తప్పక అభివృద్ధి చేసుకొని మన ఆత్మీయతను కట్టుకోవాలి. మనము దీనిని బాగుగా చేయడానికి, మనము మన ఆత్మీయ పరిపూర్ణతపై దృష్టిసారించి దానిపై ఆసక్తి కలిగియుండాలి.

ఇది ఏవిధముగా చేయగలము? ఈ ప్రశ్నకు సమాధానము యిది:

> ఎల్లప్పుడు సంతోషముగా ఉండుడి; ఎడతెగక ప్రార్థనచేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. ఆత్మను ఆర్పకుడి. ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి. సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి (5:16-22).

ఆజ్ఞల జాబితాల కనిపించునది వాస్తవమునకు మనలను పునరుజ్జీవింపచేయుటకు, కొత్త బలమిచ్చుటకు అవసరమైన దేవుని చిట్కాలాంటిది. ఈ క్రియలు క్రైస్తవులు పరిపూర్ణతను సాధించుటకును మరియు తమను తాము సిద్ధపరచుకొనుటకును ప్రోత్సహించుచుండును.

ఈ విధమైన కార్యక్రమాలలో మనము పాల్గొనినప్పుడు మన జీవితములలో ఏమి జరుగును? మనము సంతోషించెదము; మనము ప్రార్థించెదము; మనలను మార్చుమని **ఆత్మను** అడుగుదుము. విధేయత యొక్క నిజమైన విలువను కూడబెడుతూ, మన జీవితములో విధేయతను భక్తిని, నష్టపరచువాటిని తృణీకరిస్తూ మనము దేవుని యొక్క వాక్యముపై ఆధారపడుదుము. మనము ప్రేమించువారముగా, క్షమించువారముగా, ఓపికతో సహకరించువారముగా దేవుడు మనలో ప్రతి ఒక్కరిని ఎలా ఉండాలని కోరుకొంటున్నాడో అలా ఉండడానికి ఈ స్వభావాలు మరియు కార్యక్రమాలు మనలను సిద్ధపరుస్తాయి.

ఈ విలువైన కార్యక్రమాలు అప్పుడప్పుడు జరిగేవి కాక ఎల్లప్పుడు జరుగునట్లు మీరు ఎలా మీ జీవన శైలిలో భాగముగా చేసుకొనగలరు? మొదటిగా, అవి ప్రాముఖ్యమైనవి, మరియు అభివృద్ధికి కూడ అవసరమైనవని నీవు నమ్మవలసియుంది. యిలా అని ఎవరు చెప్పుచున్నారు? దేవుడే ఈ మాటను చెప్పుచున్నాడు! రెండవదిగా, వాటిని చేయుటకు ప్రారంభించండి. మీరు బహుశ మీరు ప్రారంభించిన దానిని అపివేయనటువంటి కారణాలను గూర్చి ఆలోచించవచ్చు; కానీ నీవు వాటిని ప్రారంభించనంతవరకు ఈ విలువైన గుణములు నీ జీవితములో భాగము కానేరవు - కాబట్టి ప్రారంభించండి! మూడవదిగా, మేలైన క్రియలను చేయుటలో - మిమ్మును మీరు భద్రపరచుకొండి. వాటిని గూర్చిన ప్రణాళిక

చేయండి, మరియు వాటిని చేయుటకు సమయమును ఏర్పరచుకొనండి. ఒకవేళ మీరు వాటిని మరచినా లేదా నిర్లక్ష్యము చేసినను, మరలా తిరిగి వాటిని చేయునట్లుగా తిరిగి మరి యెక్కువైన ప్రయత్నములు చేయండి.

### దేవుని సహాయునకు సిద్ధముగా ఉండండి! (5:23)

పరిపూర్ణమైన జీవితమును జీవించుటకైన ప్రయత్నములో, మనము మన బలహీనతలను ఎరిగియుందుము. మనము మన అపజయాలను గ్రహించుదుము. మనము కొన్ని సార్లు దేవుడు కోరుకొన్నదానికి నిర్లక్ష్యము చేస్తాము లేదా దానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేస్తాము. మనము కేవలము మనపై ఆధారపడినట్టయితే, మనము తప్పక విఫలమగుదుము. పరిపూర్ణతయనేది కేవలము క్రీస్తు ద్వారా దేవునియందు మాత్రమే కనుగొనబడును. పరిపూర్ణులై యుండుటను గూర్చిన ఈ సవాళ్ళలో దేవుడు మనకు తప్పక సహకరించును (5:23).

దేవుడు మాత్రమే మనలను సంపూర్ణులుగా చేయువాడు. కేవలము ఆయన మాత్రమే దీనిని చేయుటకు శక్తిని కలిగియున్నాడు. మనము చేయునదంతయు చేసినవారమైయుండి, మనము యింకను తప్పక ఆయన పై ఆధారపడవలసినవారమే. మనము సాధించినవాటిని బట్టి అతిశయపడుటయు లేదా యితరులు సాధించినవాటిని విమర్శించుటయనేది ఒక పెద్ద శోధన. లూకా 18:11, 12 వచనాలలో పరిసయ్యుడు మంచి పనులనే చేసియున్నాడు, కానీ ఆయన దేవునిపై ఆధారపడుటను మరచియున్నాడు, ఆయన కష్టపడి పనిచేసేవాడు; దేవుని సహాయము అవసరమున్న మతసంబంధమైన పాపియైయున్నాడు, కానీ ఆయన దానిని గ్రహించలేదు. అయితే 18:13లో సుంకరి తాను దేవునిపై ఆధారపడియుండుటను గ్రహించాడు. దేవుడు ఆయనకు సహకరించుటకు సంతోషించెను.

దేవుడు తన జీవితమును మరియు పరిశుద్ధతను మనతో పంచుకోవాలనుకుంటున్న ఉదార స్వభావంగల దేవుడు. దీనిని సాధ్యముచేయుటకు ఆయన యేసును అనుగ్రహించెను. పరిపూర్ణమైన క్రైస్తవులముగా, ప్రతిదానిలోను మనము దేవుని సహాయముకై వెతుకుదాము. ఈ జీవితములోను మరియు నిత్యత్వములోను దేవుడు మనలను కాపాడును. మనము దేవునిపై ఆధారపడవచ్చు. మనము *తప్పక* దేవునిపై ఆధారపడవలెను.

### ముగింపు

సన్నిహితంగా ఉన్న క్రైస్తవ స్నేహితులకు మనము ఏ విధంగా వీడ్కోలు పలుకుదము? మనమేవిధముగా వారికి ఎడబాటును గూర్చిన విలువైన ప్రోత్సాహమును యిస్తాము? 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక చివరి భాగము ఈ విషయములో మనలను నడపించును. సహోదరుల ప్రార్థనలను కోరండి. ప్రేమపూర్వకమైన వందనాలతో ఒకరినొకరము పలకరించుకొనుట ద్వారా వారి ప్రేమను చూపమని కోరండి. దేవుని వాక్యమును చదివి దానిని నిజముగా తెలుసుకొనమని వేడుకొనండి. దేవుని దయ వారికి ఎల్లప్పుడు ఉండాలని మీరు కోరుకొంటున్నారని వారికి తెలియపరచి దానిని స్థిరపరచండి (5:25–28).

ఒక వారానికైనా, లేదా ఒక సంవత్సరానికైనా, జీవితకాలానికైనా మన సహోదరుల యొద్దనుండి వెడలిపోవుట ఎంతో గొప్ప విధానము. ఇది మంచి విధానము. దేవుని

విధానము. ఇది పరిపూర్ణతను ప్రదర్శించు విధానము.

క్రైస్తవుల మానసిక మరియు హృదయ సంబంధమైన పరపూర్ణత యిటువంటి క్రియలలో కనపడును. దేవుని శక్తి మన మాటలలోను మరియు క్రియలలోను ఉపయోగించబడును. మనము పరిపూర్ణతకై పనిచేయుచున్నట్టయితే ఫలితము అనేది మనలోనే కాదు – మన చుట్టూ మనతో సంబంధమున్న వారందరిలోను కనబడును. మనము ప్రత్యేకమైన వారముగా గుర్తించబడుదుము. మనము దేవుని పిల్లలముగా గుర్తించబడుదుము! దేవుని మార్గమును అనుసరిస్తూ దేవునిని అనుసరించండి! దేవుడు మీతో ఉన్నప్పుడు, మీరు ఈ జీవితములో పరిపూర్ణత సాధించి మరియు తరువాత జీవితంలో ఆయనతో కూడ సహవాసమును పంచుకొనుటకు సిద్ధంగా ఉందురు.